# కరీంనగర్‌లో కాంగ్రెస్ బిజెపి బాహాబాహి





చురకలు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 18 : నేషనల్ హెరాల్డ్ కేసులో బీజేపీ రాజకీయ కక్షతో సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై ఈడీ వేధింపులను ఖండిస్తూ ఏఐసీసీ, టీపీసీసీ పిలుపుమేరకు కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం నిరసన ర్యాలీ నిర్వహించింది. అంబేద్కర్ చౌరస్తా (కోర్టు) నుండి బయలుదేరిన ర్యాలీని పోలీసులు అడ్డుకున్నారు. ర్యాలీలో 2లో

31వ వసంతంలోకి

చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శుక్రవారం 19 డిసెంబర్ 2025 పేజీలు : 8



# సర్పంచ్ పదవి అధికారం కాదు సేవకు ఇచ్చిన అవకాశం

(కాలగిరి శ్రీనివాస్ రెడ్డి సీనియర్ జర్నలిస్ట్)

తెలంగాణ రాష్ట్రంలో సర్పంచ్ ఎన్నికలు ముగిశాయి. ప్రజాస్వామ్య పండుగలో భాగంగా గ్రామాలు తమ భవిష్యత్తును తామే నిర?యించుకున్నాయి. నూతనంగా సర్పంచులుగా ఎన్నికైన వారందరికీ శుభాభివందనాలు. ఇది కేవలం ఒక పదవి కాదు%"% గ్రామ ప్రజలు మీపై పెట్టిన అపారమైన నమ్మకానికి గుర్తు. ఈ ఎన్నికల్లో ఒక స్పష్టమైన సందేశం వినిపించింది. కులాలకు, మతాలకు అతీతంగా చాలా పంచాయితీల్లో యువతకు ప్రజలు పట్టం కట్టారు. అవినీతి, ఆశ్రిత పక్షపాతం, అక్రమాలు, ఆక్రమణలు, అన్యాయాలు, అహంకారం, దురహంకారం.. ఇలాంటి రాజకీయ దోషాలను ప్రజలు ఇక సహించబోరని ఓటర్లు చాటిచెప్పారు. గతంలో పదవులు చేపట్టి ప్రజలను మరిచిపోయినవారికి, ఫక్తు రాజకీయాలతో గ్రామాలను విసిగించినవారికి ఓటర్లు గట్టి గుణపాఠం చెప్పారు. ఓటు వేసేదాకా దండాలు, మొక్కులు%"% ఆ తరువాత 'తొండ బలిసి ఊసరవెల్లి అయింది' అన్న చందంగా నిర్లక్ష్యం, నిర్భీతి, నిలువెల్లా అహంకారం ప్రదర్శించడాన్ని ప్రజలు తిరస్కరించారు. -2లో

## ఢిల్లీ హైకోర్టు తీర్పుతోనైనా బీజేపీకి కనువిప్పు కలుగాలి

**-నేషనల్ హెరాల్డ్ పత్రిక**
**-కేసులోదశాబ్దకాలంగా కుట్రపూరిత రాజకీయాలతో వేధింపులు..**
**-వేధింపుల రాజకీయం మానుకొని.. ప్రజా సంక్షేమంపై దృష్టి సారించాలి...**
**-మాజీ మంత్రి టి. జీవన్ రెడ్డి**



చురకలు ప్రతినిధి, జగిత్యాల, డిసెంబర్ 18 : నేషనల్ హెరాల్డ్ పత్రిక కేసులో దశాబ్ద కాలంగా బీజేపీ ప్రభుత్వం కుట్ర పూరిత రాజకీయాలతో ఈడీ దాడులతో సోనియా గాంధీ, రాహుల్ గాంధీని వేధిస్తోందని, ఢిల్లీ హై కోర్టు తీర్పు బీజేపీ ప్రభుత్వానికి చెంప పెట్టు అని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. గురువారం జగిత్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు గాజంగి నందయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ధర్నా చేపట్టారు. నేషనల్ హెరాల్డ్ కేసులో కేంద్ర ప్రభుత్వ కుట్ర పూరిత రాజకీయాలతో వేధించిన బీజేపీకి వ్యతిరేకంగా జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ నుండి తహసీల్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి, రోడ్డు పై బైఠాయించి, నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ నేషనల్ హెరాల్డ్ పత్రికను చట్టబద్ధంగా యంగ్ ఇండియా లిమిటెడ్కు అప్పగిస్తే, అవినీతి జరిగిందంటూ దశాబ్ద కాలానికి పైగా సోనియా గాంధీ, రాహుల్ గాంధీని ఈడీ కేసులతో వేధించిందన్నారు. ఢిల్లీ హై కోర్టు తీర్పుతో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ నిజాయితీ మరోసారి రుజువు అయిందని, ఏవిధమైన ఆధారాలు లేకుండా దేశ స్వాతంత్ర్యం కోసం త్యాగం చేసిన కుటుంబాన్ని వేధిస్తున్నారన్నారు. ఢిల్లీ హై కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేయడం బీజేపీ కుట్ర పూరిత రాజకీయాలకు నిదర్శనమని, రెండు దశాబ్దాలుగా గ్రామీణ నిరుపేదలకు ఉపాధి కల్పిస్తున్న ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చేందుకు -2లో

### పార్లమెంట్‌లో గాంధీ పేరును తొలగించడం

# దేశ చరిత్రలో చీకటి రోజు

**ఎంపీ గడ్డం వంశీకృష్ణ**



చురకలు ప్రతినిధి కమాన్ పూర్ డిసెంబర్ 18 : దేశ చరిత్రలో ఈ రోజును ఒక చీకటి రోజుగా భావిస్తున్నానని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ తీవ్రంగా వ్యాఖ్యానించారు. పార్లమెంట్‌లో మహాత్మా గాంధీ పేరును తొలగించడం ద్వారా బీజేపీ ప్రభుత్వం గాంధీని చరిత్ర నుంచే చెరిపివేసే ప్రయత్నం చేస్తోందని మండిపడ్డారు. 1948లో గాడ్సే మహాత్మా గాంధీని శారీరకంగా హత్య చేశాడని, అయితే ఈ రోజు మోడీ ప్రభుత్వం ఆయన ఆలోచనలతో పాటు ఆయన పేరునే చంపే ప్రయత్నం చేస్తోందని ఎంపీ వంశీకృష్ణ అన్నారు. కోట్లాది పేదలకు జీవనాధారంగా నిలిచిన ఉపాధి హామీ పథకం నుంచి గాంధీ గారి పేరును తొలగించడం ఎంత మాత్రం సరికాదని స్పష్టం చేశారు. ఈ ప్రభుత్వం పేదల కోసం పనిచేయడం లేదని, మోడీ సర్కార్ కేవలం అంబానీ, అదానీ లాంటి కార్పొరేట్ల ప్రయోజనాల కోసమే పనిచేస్తోందని విమర్శించారు. ప్రజా సంక్షేమాన్ని విస్మరించి, కార్పొరేట్ శక్తులకు దేశాన్ని తాకట్టు పెడుతోందని ఆరోపించారు. ఆర్ఎస్ఎస్ అజెండాను దేశంపై బలవంతంగా అమలు చేస్తున్నారని, 2047లో వికసిత్ భారత్ లక్ష్యంగా కాకుండా "గాంధీ ముక్త భారత్ 2047" చేయాలనే ఉద్దేశంతోనే మోడీ ప్రభుత్వం ముందుకెళ్తోందని గడ్డం వంశీకృష్ణ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గాంధీ ఆలోచనలు, విలువలు భారత ప్రజాస్వామ్యానికి పునాదులని, వాటిని ఎవరూ చెరిపివేయలేరని ఆయన స్పష్టం చేశారు.

# కరీంనగర్‌లో కాంగ్రెస్ బిజెపి బాహాబాహి

**మొదటి పేజీ తరువాయి...**పాల్గొన్న సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి తోపాటు కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్ ను ఇతర నాయకులను అరెస్టు చేసి బైపాస్ లోని సిటిసి కి తరలించారు.ఈ సందర్భంగా సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ నేషనల్ హెరాల్డ్ పత్రిక కు సంబంధించి ఎటువంటి మనీ లాండరింగ్ జరుగకున్నా ఈడి విచారణ పేరుతో సోనియా గాంధీ ని రాహుల్ గాంధీ ని వేధింపులకు గురిచేయడం దారుణమని ఢిల్లీ కోర్టు స్పష్టమైన తీర్పు ద్వారా బీజేపీ కి చెంపదెబ్బ కొట్టినట్టయిందని అన్నారు.అరెస్టయిన నాయకులను స్వంత పూచికత్తుపై వదిలిపెట్టారు.

**బిజెపి శ్రేణుల ఆందోళన అరెస్ట్**

కరీంనగర్ పార్లమెంట్ కార్యాలయం వద్ద గురువారం రోజున ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి. కరీంనగర్ కాంగ్రెస్ శ్రేణులు పార్లమెంట్ కార్యాలయాన్ని ముట్టడించే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా బిజెపి , కాంగ్రెస్ శ్రేణుల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది . ఇరు పార్టీలు హోరా హోరీగా నినాదాలు చేశారు. అనంతరం కరీంనగర్ కాంగ్రెస్ కార్యాలయ ముట్టడికి బిజెపి శ్రేణులు బయలుదేరడం తో పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి కాంగ్రెస్ , బిజెపి నేతలను పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా బిజెపి నేతలు మాజీ మేయర్ , యాదగిరి సునీల్ రావు, పార్లమెంటు కన్వీనర్ బోయిన్ పల్లి ప్రవీణ్ రావు, మాజీ ఎంపీపీ వాసాల రమేష్ లు కాంగ్రెస్ వ్యవహరించిన తీరుపై మండిపడ్డారు. నేషనల్ హెరాల్డ్ కేసు విషయంలో చట్టం తన పని తాను చేసుకోపోయిందనే విషయాన్ని కాంగ్రెస్ గుర్తించాలన్నారు. బిజెపి ప్రతీకార రాజకీయాలు చేస్తుందని కాంగ్రెస్ ఆరోపణలు చేయడం సరికాదన్నారు. నేషనల్ హెరాల్డ్ కేసు 2008 ప్రారంభమైందని , ఆ సమయంలో కేంద్రంలో మోడీ ప్రభుత్వం లేదనే విషయాన్ని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. కాంగ్రెస్ నాయకులు బిజెపిపై చేస్తున్న ఆరోపణలన్నీ పూర్తిగా రాజకీయ ప్రయోజనాల కోసం చేస్తున్నవేనన్నారు. కాంగ్రెస్ ఈ కేసును రాజకీయ రంగు పులిమీ లబ్ది పొందాలనుకోవడం. మూర?త్వం అన్నారు. డూప్లికేట్ గాంధీ వారసులకు మద్దతిచ్చే నాయకులకు సిగ్గుండాలన్నారు. బిజెపితో ఇలాంటి రాజకీయ ఆటలాడితే తగిన గుణపాఠం చెబుతామని వారు ఈ సందర్భంగా హెచ్చరించారు.

# ఢిల్లీ హైకోర్టు తీర్పుతోనైనా బీజేపీకి కనువిప్పు కలుగాలి

**మొదటి పేజీ తరువాయి...**కుట్ర చేస్తోందని ఆరోపించారు. మహాత్మ గాంధీ పేరు మీదుగా కొనసాగుతున్న ఉపాధి హామీ పథకానికి పేరు మార్చే కుట్ర చేస్తు, బీజేపీ కుట్రపూరిత రాజకీయాలు చేస్తోందని, ఢిల్లీ హైకోర్టు తీర్పుతో బీజేపీ ఇకనైనా కళ్ళు తెరవాలని, నేషనల్ హెరాల్డ్ కేసు లో కాంగ్రెసు నాయకులను బీజేపీ వేధింపులను ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఉపాధి హామీ పథకానికి మహాత్మ గాంధీ పేరు తొలగించే ప్రతిపాదన ఉపసంహరించుకోవాలని, ఉపాధి హామీ పథకంలో ప్రజలకు ఉపయోగపడేవిధంగా మార్పులు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం డిసిసి అధ్యక్షుడు గాజంగి నందయ్య మాట్లాడుతూ భారతీయుల స్వేచ్ఛ సమానత్వం కోసం జవహర్ లాల్ నెహ్రూ నేషనల్ హెరాల్డ్ పత్రిక స్థాపించారని, అవినీతి ఆరోపణలతో, పదేళ్లుగా బీజేపీ ప్రభుత్వం కాంగ్రెస్ నాయకులను వేధిస్తోందని, బీజేపీ కుల, మత రాజకీయాలు చేస్తూ ప్రజలను రెచ్చగొడుతూ సబ్బం గడుపుకుంటోంని, రాహుల్ గాంధీని దేశ ప్రధానమంత్రిని చేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పని చేయాలని పిలుపునిచ్చారు.

## కమ్ము కున్న పొగ మంచు...

### చలితో వనుకుతున్న ప్రజలు



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం డిసెంబర్ (18):**జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలంలోని గోదుర్, తిమ్మపుర్, తిమ్మపుర్ తండ,యామపుర్, ఫకిర్ కోండపుర్, వేములకుర్తి, బర్దిపుర్, ములరాంపుర్, ఎర్దండి, కోమటికోండాపుర్, వర్షకోండ, డబ్బ, ఎర్రాపుర్, అమ్మకపేట్, ఇబ్రహింపట్నం, కేశాపుర్, కోజన్ కోత్తుర్ గ్రామలలో తెల్లవారు జామున పొగ మంచు కప్పేసింది. ఎటు చూసినా పొగ మంచు కప్పేయడంతో రోడ్డుపై ప్రయాణం చేసే వాహనదారులు ఇబ్బంది పడ్డారు. దీనికి తోడు చలి కూడా తీవ్రంగా ఉండటంతో ప్రజలు చలికి వనికి పోయారు. కొందరు చలి మంట వేసుకున్నారు.ఉదయం 9 గంటల వరకు పొగ మంచు పోలేదు.కాగ ఈ చలి తగ్గే వరకు జాగ్రత్తలు పాటించాలని వైద్యులు,నిపుణులు సూచిస్తున్నారు.

# నమ్మకానికి పట్టాభిషేకం... గ్రామాల్లో అభివృద్ధికి శ్రీకారం





**చురకలు విలేకరి పెగడపల్లి, డిసెంబర్ 18 :** తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి సహకారంతో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో జగిత్యాల జిల్లాలోని పెగడపల్లి మండలంలో గ్రామ సర్పంచులుగా పోటీ చేసి సర్పంచులుగా గెలుపొంది కాంగ్రెస్ పార్టీ హవా కొనసాగించారు. పెగడపల్లి మండలంలోని పెగడపల్లి గ్రామంలో ఒరుగల అరుణ - శ్రీనివాస్, బతికపల్లి గ్రామంలో ముంజ మహేశ్వరి - మధుకర్ గౌడ్, మద్దులపల్లి గ్రామంలో వెల్మ బలరాం రెడ్డి, నందగిరి గ్రామంలో ధనియాల రజిత - సురేష్, ఐతుపల్లి గ్రామంలో మ్యాకల అంజమ్మ - మల్లయ్య యాదవ్, దోమలకుంట గ్రామంలో బండారి మణెమ్మ - శ్రీనివాస్, మ్యాకవెంకయ్య పల్లి గ్రామంలో జీల రాకేష్ యాదవ్, ఏడుమోటల పల్లి గ్రామంలో మేక శ్రావణి - సుధాకర్ రెడ్డి, రాజారాం పల్లి గ్రామంలో ఇస్లావత్ రమేష్ నాయక్, నరసింహుని పేట గ్రామంలో సంధి రాజమణి - మల్లారెడ్డి, రాములపల్లి గ్రామంలో అమిరిశెట్టి లక్ష్మీనారాయణ, వెంగలాయి పేట గ్రామంలో మోకినపల్లి గోపాల్, ఎల్లాపూర్ గ్రామంలో పులి రాజేశం, రాంభద్రుని పల్లి గ్రామంలో కాశవేణి కుమార్, శాలపల్లి గ్రామంలో కాప్రవేణి చామంతి - నవీన్ సర్పంచులుగా గెలుపొందారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సర్పంచ్ లకు, ఉప సర్పంచ్ లకు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎఎంసి చైర్మన్ రాములు గౌడ్ గురువారం అభినందనలు తెలియజేసి, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బుర్ర రాములు గౌడ్ మాట్లాడుతూ ... మండలంలోని 23 గ్రామాలకు 16 గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుపొందడం సంతోషకరమని, గెలిచిన సర్పంచులు అందరూ తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ సహకారంతో గ్రామాలను అభివ ృద్ధి పథంలో నడపాలని, గ్రామ అభివ ృద్ధిని కాంక్షించి ప్రజలు ఇచ్చిన తీర్పుకు కట్టుబడి ఉండి కుల మతాలకు అతీతంగా, రాజకీయాలకు తావు లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడాలని, గ్రామాలలో మౌలిక వసతుల కల్పన ధ్యేయంగా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి సేవకులుగా పని చేయాలని, రాబోవు కాలంలో పార్టీని బలోపేతం చేస్తూ ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో మెజార్టీ అభ్యర్థులను గెలిపించుకొని ఎంపీపీ, జడ్పిటిసి సీట్లను కైవసం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సర్పంచ్ పదవి అధికారం కాదు....

**మొదటి పేజీ తరువాయి...**ఇది యాద ృఛికేం కాదు%ాా% ప్రజల ఆగ్రహానికి వచ్చిన స్పష్టమైన తీర్పు.అందుకే ఈసారి గ్రామాలు కొత్త దారిని ఎంచుకున్నాయి. ఆశలు, ఆకాంక్షలు, మార్పు కోరికలతో యువకులను ముందుకు తెచ్చాయి. ఇది యువతకు దక్కిన గౌరవం మాత్రమే కాదు%ాా% ఒక పెద్ద బాధ్యత కూడా.ఇప్పుడు అసలైన పరీక్ష మొదలవుతోంది. పదవి చేపట్టగానే అహంకారం, అధికార దర్పం చూపించే ప్రలోభానికి దూరంగా ఉండాలి. సర్పంచ్ పదవి అధికారం కాదు.. సేవకు ఇచ్చిన అవకాశం. మీరు గెలిచింది మీ వ్యక్తిగత గొప్పతనానికి కాదు%ాా% గ్రామ ప్రజల ఆశలకు ప్రతినిధిగా నిలబడతారనే నమ్మకానికి. గ్రామంలో ప్రతి సమస్య మీ సమస్యగా మారాలి. నీరు, రహదారులు, పారిశుధ్యం, పాఠశాలలు, ఉపాధి ఇవన్నీ ఫైళ్లలో కాదు, ప్రజల జీవితాల్లో మార్పు తేవాలి. “నన్ను ఎందుకు గెలిపిం చారు?” అనే ప్రశ్నను ప్రతిరోజూ మీలో మీరే అడగాలి. ఆ ప్రశ్నకు సమాధానమే మీ పాలనకు దిక్సూచి.అహంకారం రాజకీయ జీవితానికి శత్రువు. ప్రజలను తక్కువగా చూసిన నాయకులను చరిత్ర ఎప్పుడూ క్షమించలేదు. అవసరమైన సమయంలో ప్రజలు సరైన తీర్పు చెప్పడం ఖాయం. కాబట్టి కన్ను మిన్ను గానక అధికార ప్రదర్శన చేయడం కాదు%ాా% చెయ్యి చాచితే వెంటనే స్పందించే సేవా భావమే నాయకత్వ లక్షణం.గ్రామాన్ని “నా గ్రామం”గా కాదు%ాా% “మన గ్రామం”గా చూడగలిగిన రోజే నిజమైన సర్పంచ్‌గా మీరు నిలుస్తారు. పదవి అయిదేళ్లది మాత్రమే కావచ్చు%ాా% కానీ మంచి పేరు తరతరాలకు నిలుస్తుంది.నూతన సర్పంచులారా..మీ విజయం ఆశల ఆరంభం.మీ పాలన విశ్వాసానికి నిదర్శ నం కావాలి. అహంకారాన్ని వదిలి, బాధ్యతను ఒడిసిపట్టి, గ్రామా భివ ృద్ధే లక్ష్యంగా ముందుకు సాగితే మీరు గెలిచినది ఎన్నికలో మాత్రమే కాదు ప్రజల హ ృదయాల్లో కూడా. బెస్ట్ ఆఫ్ లక్.

## గ్రామ సర్పంచులు

# ప్రజా సేవలో భాగస్వాములు కావాలి





## మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

**చురకలు విలేఖరి పెగడపల్లి, డిసెంబర్ 18 :** గ్రామాలలో గెలుపొందిన బిఆర్ఎస్ పార్టీ గ్రామ సర్పంచులు గ్రామ సేవలో భాగస్వాములు కావాలని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కావాలని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలో గెలిచిన బి.ఆర్.ఎస్ పార్టీ సర్పంచ్ లను, ఉప సర్పంచ్, వార్డు సభ్యులను శాలువాతో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ గురువారం సన్మానించి, అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నూతన ఫర్టిలైజర్ వినియోగం పై అవగాహన కార్యక్రమం

**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం డిసెంబర్ (18) :** యూరియా పంపిణీ మరింత సులభతరం చేసేందుకు,రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ 20 నుండి నూతనంగా తీసుకొస్తున్న ఫర్టిలైజర్ యాప్ గురించి స్టేట్ లెవెల్ వీడియో కాన్ఫరెన్స్ ని వ్యవసాయ శాఖ డైరెక్టర్ బి గోపి నిర్వహించారు. ఈ నూతన యాప్ ద్వారా రైతులు తమ దగ్గర్లో ఉన్న డీలర్ల వద్ద గల యూరియా స్టాక్ వివరాలని ఇంటి నుండే ఆన్లైన్ లో తెలుసుకోవచ్చు అని షాప్ దాక వెళ్లి లైన్ లో నిల్చొవాల్సిన పని ఉండదు అని తెలిపారు. రైతులు తమ మొబైల్



నెంబర్ తో లాగిన్ అయ్యి పంట వివవరాలు నమోదు చేస్తే తను ఎంపిక చేసుకున్న డీలర్ వద్ద తనకు కావాల్సిన యూరియా బస్తాలు బుక్ చేసుకోవచ్చు. దీనికి ఒక బుకింగ్ ఐడి లభిస్తుంది ఈ బుకింగ్ ఐడి తో డీలర్ వద్దకు వెళ్లి రైతులు తమ కావాల్సిన యూరియా పొందవచ్చు. అదేవిధంగా వ్యవసాయ శాఖ అధికారులు డీలర్లు ఇందుకోసం తీసుకోవాల్సిన చర్యల గురించి రైతులందరికీ కూడా ఈ ఫర్టిలైజర్ యాప్ గురించి అవగాహన కల్పించాల్సిందిగా.పలు సూచనలు చేశారు అనంతరం మండల వ్యవసాయ అధికారి రాజ్ కుమార్ మండలంలో గల డీలర్ అందరితో సమావేశం ఏర్పాటు చేసి యూరియా స్టాక్ వివరాలను రోజువారీగా యాప్‌లో ఎంట్రీ చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాజ్ కుమార్,ఎఇఓలు ప్రవళిక,సాయికృప,వినోద్,సాగర్ డీలర్ లు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 24న నిరాహార దీక్షలు

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, డిసెంబర్ 18 :** జిల్లా కేంద్రాలలో ఈ నెల 24న నిరాహార దీక్షలు చేపట్టాలని రాష్ట్ర కమిటీ నిర్ణయం తీసుకున్నట్లు జగిత్యాల జిల్లా రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ వెల్లడించింది. గురువారం పెన్షనర్స్ భవన్ లో జిల్లా అధ్యక్షులు ఏ.నరేందర్ రావు అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నరేందర్ రావు, కార్యదర్శి ఎన్నం రాంరెడ్డిలు మాట్లాడుతూ 2024 మార్చి నుండి రిటైర్డ్ అయిన ఉద్యోగుల రిటైర్మెంట్ బకాయిలు ఇవ్వనందున చాలామంది మానసిక ఒత్తిడికి లోనై



అసువులుబాశారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి పలుమార్లు విన్నవించిన, స్పందించకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలలో ఈ నెల 24న నిరాహార దీక్షలు చేపట్టాలని రాష్ట్ర కమిటీ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. గురువారం సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ నిరాహార దీక్షకు రిటైర్డ్ బకాయిలు రాని ఉద్యోగులతో పాటు సర్వీస్ ఉద్యోగులు, పెన్షనర్స్ ఎక్కువ సంఖ్యలో హాజరై ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ నిరాహార దీక్షకు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అయిల్నేని నరేందర్ రావు, ఎన్నం రాంరెడ్డి, కోశాధికారి మామిడాల లక్ష్మీనారాయణ, కమిటీ సభ్యులు జి. దుబ్బయ్య, బి.రాజేశం, ఎ.చంద్రమౌళి, ఎం.శంకరయ్య, యకె. సదానందచారి, టి.గంగరాజం, కొండపలుకుల నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

# నమ్మకానికి పట్టాభిషేకం.. అభివృద్ధికి శ్రీకారం...

### -చిన్నాపూర్ గడ్డపై "గట్టు శారద" జయకేతనం

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, డిసెంబర్ 18 :** జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం చిన్నాపూర్ గ్రామపంచాయతీ ఎన్నికల్లో గట్టు శారద గంగయ్య ఘన విజయం సాధించి విజయకేతనం ఎగురవేశారు. ఈ ఎన్నికల సమరంలో మొదటి నుండి అనుకున్నట్లుగానే గ్రామ ఓటర్లు కత్తెర గుర్తు వైపే మొగ్గుచూపుతూ గట్టు శారద గంగయ్య కు అఖండ మెజారిటీని కట్టబెట్టారు.ఫలితాల వెల్లడి



అనంతరం గ్రామంలో పండుగ వాతావరణం నెలకొనగా రాత్రి గంగయ్య అనుచరులు, గ్రామస్థులు బాణసంచా కాల్చుతూ, రంగులు చల్లుకుంటూ విజయోత్సవ ర్యాలీని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచ్ శారద గంగయ్య మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఓట్లు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికీ శిరస్సు వంచి వందనం చేస్తున్నానని, ఈ గెలుపు చిన్నాపూర్ గ్రామ ప్రజల ఆత్మ గౌరవానికి ప్రతికని అభివర్ణించారు. రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తాన న్నారు. గ్రామ అభివృద్ధిని కాంక్షించి ప్రజలు ఇచ్చిన ఈ తీర్పుకు కట్టుబడి ఉంటానని, కులమతాలకు అతీతంగా, రాజకీయాల కు తావులేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తానని పేర్కొన్నారు. గ్రామంలో మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవకుడిగా పనిచేస్తానని ఆమె ఉద్ఘాటించారు. నూతన సర్పంచ్ శారద గంగయ్య సంబరాల్లో బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్, జగిత్యాల జిల్లా సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, చిన్నాపూర్ ఉపసర్పంచ్ చట్ట శ్రీనివాస్,వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు,మహిళలు పాల్గొని శారద గంగయ్యకు శుభాకాంక్షలు తెలిపారు.

# జగిత్యాలలో దేశం పోతున్నావానే భావ పాట చిత్రీకరణ

**చురకలు విలేఖరి,జగిత్యాల, డిసెంబర్, 18 :** గల్ఫ్‌లో మనవారు పడుతున్న బాధలు,జీవిత ఇతివృతంపై జగిత్యాల జిల్లాకు చెందిన ప్రముఖ జానపద రచయిత, గాయకురాలు మెండే మౌనిక అలియాస్ మామిడి మౌనిక నిర్మాణ సారథ్యంలో ప్రధాన పాత్రదారి మెండే మల్లికార్జున్ నటిస్తున్న ఈ పాట గురువారం రోజున మౌనిక రాసిన దేశం పోతున్నావనే భావ పాట యూట్యూబ్ కొరకు వీడియో చిత్రీకరణ జగిత్యాలలోని ఇసుక డంప్ యార్డులో చిత్రీకరించారు. గల్ఫ్ ఎడారి సహజత్వం కొరకు ఈ ఇసుక యార్డును ఎన్నుకున్నామని మౌనిక తెలిపారు. వీడియో పాట త్వరలో విడుదల జేయడం జరుగుతుందని ప్రజలు అందరు పాటను చూసి ఆదరించాలని మౌనిక కోరారు. మౌనికతో సేల్ఫీలు దిగేందుకు ప్రజలు ఎగబడ్డారు. ఈ కార్యక్రమంలో



కళాశ్రీ అధినేత గుండేటి రాజు, జలందర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచ్‌లకు సన్మాణం



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం డిసెంబర్ (18) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం లోని వివిధ గ్రామాలలో నూతన సర్పంచులుగా గెలుపొందిన పలువురు నాయకులను ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ కార్యలయంలో గురువారం మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగాం రాజు , మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలాల వెంకట్ రెడ్డి, ఇబ్రహీంపట్నం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూడ శ్రీకాంత్ రెడ్డిలు శాలువలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుంట్ల కవితను కలిసిన జగ్గసాగర్ సర్పంచ్



**చురకలు విలేకరి,మెట్‌పల్లి రూరల్, డిసెంబర్ 18 :** మెట్‌పల్లి మండలం జగ్గసాగర్ గ్రామంలో జరిగిన మొదటి విడత ఎన్నికల్లో భాగంగా పుల్ల సాయి గౌడ్ (జగన్) సర్పంచ్ గా విజయం సాధించగా గురువారం కల్వకుంట కవిత అనిల్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. 12 మంది సర్పంచ్ అభ్యర్థులు పోటిపడగా జరిగిన ఎన్నికల్లో ఘన విజయం సాధించిన పుల్ల సాయి గౌడ్ కు కల్వకుంట్ల కవిత శాలువాతో సన్మానించి అభినందించారు. అనంతరం సర్పంచ్ పుల్ల సాయి గౌడ్ కవితకు పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ధర్మపురిలో ఘనంగా పెన్షనర్స్ డే



**చురకలు విలేకరి,ధర్మపురి,డిసెంబర్ 18 :** ధర్మపురి పట్టణంలోని బ్రాహ్మణ సంఘంలో గురువారం ఘనంగా పెన్షనర్స్ డే వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పదవి విరమణ పొందిన ఉద్యోగులను సన్మానించారు. పెన్షనర్లు కొంక రామచందర్,దేవయ్య,రాములు,గౌస్ బేగంలను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఇందారపు బండయ్య,దాత్తత్రి,మ్యాన రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపులి సంచారిస్తుందని ఊర్లో చాటింపు

### -పజలు జాగ్రత్తగా ఉండాలని అటవీ శాఖ అధికారుల హెచ్చరిక

**చురకలు విలేకరి,మెట్‌పల్లి రూరల్, 18 డిసెంబర్ :** మెట్‌పల్లి మండలం లోని కేసిఆర్ తండా మరియు రంగారావుపేట అటువైపుగా ఉన్న గ్రామాల్లో పెద్ద పులి సంచరించే అవకాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ రేంజ్ అధికారి అరుణ్ కుమార్ తెలిపారు. ఈ మేరకు గురువారం అటవీ ప్రాంత సమీప గ్రామాల్లో డప్పు, మైకు ద్వారా చాటింపులు వేసి ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని పులి దాడిలో పశువులు మరణిస్తే వెంటనే అటవీశాఖ అధికారులకు తెలియజేయాలన్నారు. పశువులు,మేకలు, గొర్రెలను మెత కోసం అటవీ ప్రాంతాలకు వెళ్ళవదని ప్రజలకు,కాపారులకు సూచించారు.

# టీ-హబ్, టీ-వర్క్స్ సందర్శించిన డిగ్రీ విద్యార్థులు

**చురకలు విలేకరి,కోరుట్ల, డిసెంబర్ 18 :** కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఆధ్వర్యంలో మెట్పల్లి,కోరుట్ల డిగ్రీ కళాశాలలకు చెందిన విద్యార్థినివిద్యార్థులు హైదరాబాద్‌లోని ప్రతిష్టాత్మక టీ-హబ్, టీ-వర్క్స్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మాట్లాడుతూ విద్యే నిజమైన సంపద అని పేర్కొన్నారు. డిగ్రీ పూర్తి చేయడమే లక్ష్యంగా కాకుండా, నైపుణ్యాలు పెంపొందించుకుని స్వయంగా అవకాశాలను సృష్టించుకోవాలని సూచించారు. టీ-హబ్, టీ-వర్క్స్



అందిస్తున్న స్టార్టప్స్,స్కిల్ డెవలప్మెంట్ అవకాశాలను పూర్తిగా వినియోగించుకోవాలని ఆయన తెలిపారు. టీ-హబ్, టీ-వర్క్స్‌లో స్టార్టర్లు ఎలా ప్రారంభమవుతున్నాయో కొత్త ఆలోచనలు పరిశ్రమలుగా ఎలా మారుతున్నాయో, యువతకు అందిస్తున్న శిక్షణ, సాంకేతిక మద్దతు వంటి అంశాలను విద్యార్థులు ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. ఈ సందర్శనతో విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెరిగింది. కొత్త ఆలోచనలకు ప్రేరణ లభించింది. భవి ష్యత్తులో ఉద్యోగాలు కోరుకునే స్థాయి నుంచి ఉద్యోగాలు కల్పించే స్థాయికి ఎదగాలనే ఆశయం బలపడింది. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు కూడా ప్రపంచ స్థాయి అవకాశాలను అందుకోవాలనే సంకల్పంతో ఇలాంటి విద్యా- ప్రయోజనకర కార్యక్రమాలు చేపడుతున్న కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కు విద్యార్థులు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

# పిల్లల్లో పఠనాసక్తిని పెంచడం ఎలా?

ఒక భవనానికి పునాది ఎంతో ముఖ్యమో మనిషి జీవితంలో బాల్యదశ అంత ముఖ్యమైనది . ఈ దశలో నేర్చుకున్న అలవాట్లు విలువల పైననే భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది. పిల్లల సర్వతోముఖాభివృద్ధిలో బాల్యదశ కీలకమైంది. వ్యక్తి మెరుగైన జీవితానికి బాల్యమే పునాది. బాల్యాదశలో పిల్లల మెదడు పెరుగుదల అభివృద్ధి ఎక్కువగా జరుగుతుంది. పిల్లలకుక్రమశిక్షణ నిజాయితీ దయ క్షమా గుణం స్వేచ్ఛ సేవాభావం షేరింగ్ కేరింగ్ అలవాట్లు బాల్యదశలోనే కలుగుతాయి. వారి మానసిక వికాసం వ్యక్తిత్వ వికాసం బాల్య దశలోనే మొదలౌతుంది. బాల్యం సంతోషంగా ఆరోగ్యంగా సాగితేనే వ్యక్తి భవిష్యత్తు దేశ భవిష్యత్తు బాగుం టుంది .పుస్తక పఠనంవల్ల బాల్యదశలోనే పిల్లల్లో పరిశీలన పరిశోధన శాస్త్రీయ దృక్పథానికి కావలిసిన బీజాలు పడుతాయి.?



**పిల్లల్లో పఠనా సక్తిని పెంచాలి**

పిల్లల్లో పుస్తక పఠనాసక్తిని పెంపొందించడం అనేది ఒక క్రమ పద్ధతిలో జరగవలసిన ప్రక్రియ. పుస్తక పఠనం వల్ల పిల్లల్లో ప్రశ్నించే తత్వం పెరుగుతుంది. వారు అడిగిన ప్రశ్నలకు ఓపిక సమాధానం చెప్పాలి. సమస్యలకు పరిష్కారాన్ని కనుగొనమని ప్రోత్సహించాలి .పుస్తక పఠనం వల్ల విశ్లేషణాత్మక ఆలోచనలు పెరుగుతాయి. పుస్తకాలను కథలను మహనీయుల జీవిత చరిత్రలను చదివే అలవాటు పిల్లలకు చేయడం వల్ల వారి ఊహాశక్తినీ ప్రోత్సహించగలం. డ్రాయింగ్ పేపర్ క్రాఫ్ట్ వాటితో బొమ్మలు తయారు చేయడం వల్ల పిల్లల్లో సృజనాత్మకత పెరుగుతుంది. శారీరక మానసిక ఆరోగ్యం సిద్ధిస్తుంది

**పెద్దలు తల్లితండ్రులు రోల్ మోడల్స్**

పెద్దలు తల్లిదండ్రులు పిల్లలకు రోల్ మోడల్‌గా ఉండాలి. పిల్లలు పెద్దలను చూసి నేర్చుకుంటారు. పెద్దలు స్వయంగా పుస్తకాలు చదవడం చూసినప్పుడు వారికి కూడా చదవాలని కుతూహలం కలుగుతుంది.

**బాల్యదశలో ప్రారంభించండి**

పుస్తక పఠనంపై ఆసక్తిని పిల్లల్లో బాల్యదశలోనే ప్రారంభించాలి. 6 సం" రాల వయసు నుండి పిల్లలకు బొమ్మల పుస్తకాలు మరియు చిన్న కథలు పరిచయం చేయాలి. పడుకునే ముందు కథలు చదివి వినిపించడం వల్ల పుస్తక పఠనం పట్లవారికి ఆసక్తి ఏర్పడుతుంది

**పిల్లల వయసు ఆసక్తిని బట్టి పుస్తక పఠనం ఎంపిక చేయాలి.**

పిల్లల వయసు వారి ఆసక్తిని బట్టి ఉత్తమమైన కథ పుస్తకాలు ఎంపిక చేసి చదివించాలి. పిల్లల మనోవికాసానికి ఈ ఉపయోగపడే పుస్తకాలు అందుబాటులో ఉంచాలి. జంతువుల కథలు చిన్న పిల్లలకు జంతువులు మాట్లాడే కథలు బాగ నచ్చుతాయి. కథలు చదువుటం ద్వారా జంతువుల గురించిన జ్ఞానాన్ని పొందుతారు. నీతి కథలు పంచతంత్రము వంటి నీతి కథలుపిల్లల్లో నైతిక విలువలు క్రమ శిక్షణ ఏర్పాటుకు దోహఫ పడుతాయి. కథల్లో ఉండే సందేశం వారి వ్యక్తిత్వ వికాసానికి ఉపయోగపడుతుంది. పుస్తక పఠనం వల్ల జీవితంలో ఎదురయ్యే సమస్యలు వాటికి పరిష్కార నైపుణ్యాలు కలుగుతాయి.

**పెద్ద పిల్లలు సాహస యాత్రలు కథలు**

పెద్ద పిల్లలకు( 08 బి 12 సం" రాల వయసులో వారికి) సాహస యాత్రలు డిటెక్టివ్ కథలు అడ్వెంచర్స్ లాంటి పుస్తకాలు నచ్చుతాయి వాటి పఠపనానికి ప్రాధాన్యత ఇస్తారు. అలాంటి పుస్తకాలు లైబ్రరీలోఅందు బాటులో ఉంచాలి. ఇలాంటి పుస్తకాలు చదవడం వల్ల పిల్లల్లో సమస్యలు గుర్తింపు పరిష్కారం నైపుణ్యాలు పెరుగుతాయి. సైన్స్ ఫిక్షన్ మరియు ఫాంటసీ ఈ రకమైన పుస్తకాల పఠనం పిల్లలో రచన శక్తి సృజననైపుణ్యాన్నిపరిశోధనాత్మకతను ఆవిష్కరింపజేస్తాయి.

**ఆధ్యాత్మిక చరిత్ర పుస్తకాల పఠనం**

పిల్లలు ఆధ్యాత్మిక చరిత్ర పుస్తకాలు ప్రోత్సహించాలి. పురాణం జానపద కథలు భారతీయ సామాజిక సంస్కృతిక పరంపరను అర్థం చేసుకోవడానికి ఉపయోగపడుతాయి. పురాణాలు రాజుల కథలు జానపదవీరుల కథలు మన సంస్కృతిని చరిత్రను చదవడం వల్ల పిల్లలకు దేశ సంస్కృతి పట్ల పరిచయం ఏర్పడుతుంది.

**చిన్న పిల్లలు బిబొమ్మల పుస్తకాలు**

02 నుంచి 5 సం"రాల వయసున్న పిల్లలకు రంగురంగుల బొమ్మలున్న పుస్తకాలు నచ్చుతాయి. పుస్తక పఠనం వల్ల పిల్లల్లో పదజాలం పైపట్టు పెరుగుతుంది. కమ్యూనికేషన్ స్కిల్స్ పెరుగుతాయి. ప్రముఖ వ్యక్తుల జీవిత చరిత్రలు చధవడం ద్వారా పిల్లలు స్ఫూర్తి పొందుతారు. చరిత్రలో మహా పురుషులు పడ్డకష్టాలు అధిగ మించిన తీరు పిల్లల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచ డానికి మార్గదర్శిగా ఉపయోగ పడుతాయి.

**పిల్లలు పుస్తక ఎంపికలో స్వేచ్ఛ**

పెద్దలు తల్లిదండ్రులు పిల్లలకు నచ్చిన పుస్తకాల ఎంపికలో స్వేచ్ఛనివ్వాలి. వారి ఆసక్తిని బట్టి వారికి నచ్చినవి ఎంచుకోనివ్వండి. పిల్లలకు ఇంట్లో ఒక గదిని రీడింగ్ లైబ్రరీకొరకు కేటాయించండి. లైబరీలో చరిత్ర సామాజిక సాహిత్య ఆధ్యాత్మిక పుస్తకాలు ఉండేట్లు ఏర్పాటు చెయ్యాలి. పిల్లల్లో మానసిక ధైర్య సాహసాలు కలిగించే కథల పుస్తకాలు ఉంచాలి. సౌకర్యవంతమైన కుర్చీ లేదా క్యూస్షన్లతో ప్రశాంతంగా చదువుకోడానికి ఏర్పాటు చేయండి

**పిల్లలతో లైబ్రరీ సందర్శన**

తల్లితండ్రులు పెద్దలు పిల్లలతో లైబ్రరీ సందర్శనలు క్రమం తప్పకుండా చేయాలి. స్థానిక గ్రంధాలయలకు బాలల గ్రంధాలయాలకు బుక్ షాపులకు పిల్లలను తీసుకెళ్లడం ద్వారా వారు కొత్త పుస్తకాలు చూసి వాటిని చదివేలా ప్రోత్సహించండి. ఆటపాటలతో కూడిన పుస్తక పఠనాన్ని ప్రోత్సహించాలి. కథలోని పాత్రలను పిల్లలచేత నటింప చేయడం ద్వారా పిల్లల్లో పుస్తక పఠనం పట్ల ఆసక్తి ప్రేరేపించాలి. కథలోని పాత్రలను పిల్లలచేత నటింప చేయడం ద్వారా పుస్తక పఠనంకాంక్షను పిల్లల్లో రగిలించాలి.

**పఠనంతో భాషా ప్రావీణ్యం**

పిల్లలకుతెలుగు భాష పై పట్టు కోసం పాతచందమామ పత్రికలు లేదా మనబడి పుస్తకాన్ని చదివించాలి. ఇంట్లో తెలుగు మాట్లాడం తెలుగులో రాయడం తెలుగులో పాటలు పాడడం పిల్లలతో అభ్యాసం చేయించాలి. పిల్లలు తెలుగులో రైమ్స్ చిన్న పిల్లల పాటలు వినడం చేయాలి. డిజిటల్ పరికరాలు పరిమితి డిజిటల్ పరికరాలు వాడకం టీవీ మొబైల్ వినియోగం తగ్గించాలి. ఆ సమయంలో ఆసక్తికరమైన కథలను పుస్తకాలను అందుబాటులో ఉంచాలి.

**పఠనాన్ని ప్రోత్సహించడానికి బహుమతులు ఇవ్వాలి.**

పిల్లలు పుస్తకం పఠనం పట్ల ఆసక్తిని పెంచడానికి తల్లిదండ్రులు పెద్దలు పిల్లలకు ప్రోత్సాహక బహుమతులు ఇచ్చి పుస్తక పఠనా ప్రక్రియలో వారిని భాగస్వాములను చేయాలి. పుస్తక పఠన పోటీలు నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు ఇవ్వాలి. పిల్లలకు ప్రశంసలు చిన్న చిన్న బహుమతులు ఇవ్వడం ద్వారా పుస్తక పఠనాన్ని జీవనశైలిలో భాగం చేయాలి. పుస్తక పఠనాన్ని ఆనందకరమైన ప్రయాణంగా మార్చినప్పుడు పిల్లలు సహజంగానే పుస్తక పఠనంపై ఆసక్తి పెంచుకుంటారు. పిల్లలు పుస్తకపఠనాన్ని అలవాటు చేసుకుంటే సృజనాత్మకత పెరుగుతుంది. సమాజంలో జరిగే సంఘటనలు జాతీయ సమస్యల పట్ల స్పందించే తత్వాన్నిపిల్లలకు ఉపాధ్యాయులు తల్లితండ్రులు నేర్పాలి. సామాజిక సమస్యలపై వ్యాస రచన వక్తృత్వ పోటీల్లో పిల్లల్ని ప్రోత్సహించి వారిలో నూతన ఆలోచనలను ప్రేరేపించాలి .అధ్యాపకులు ఉపాధ్యాయులు సమిష్టిగా పిల్లల సర్వతోముఖ వికాసానికి సమిష్టిగా కృషి చేస్తేనే విజ్ఞాన వంతమైన సమాజం ఏర్పడుతుంది.

**(డిసెంబర్ 19 బి29 వరకు హైదరాబాదులో జరిగే 38 హైదరాబాద్ బుక్ ఫెయిర్ సందర్భంగా పిల్లల్లో పుస్తక పఠనాసక్తిని పెంచడంపై రాసిన వ్యాసం)**

**నేదునూరి కనకయ్య అధ్యక్షులు**
**తెలంగాణ ఎకనామిక్ ఫోరం**
**తెలంగాణ ఎడ్యుకేషన్ ఫోరం**
**కరీంనగర్9440245771**

## మాజీ మంత్రిని కలిసిన రామారావుపల్లె సర్పంచ్



**చురకలు విలేకరి, రాయికల్, డిసెంబర్ 18 :** రెండో విడత స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచుగా విజయం సాధించిన రాయికల్ మండలం రామారావు పల్లె గ్రామ సర్పంచ్ కోటే రాజేందర్ గురువారం మాజీ మంత్రి జీవన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన నూతన సర్పంచ్ కు శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీల కతీతంగా స్థానిక సంస్థల్లో గెలుపొందిన సర్పంచులు పార్టీలకతీతంగా ప్రజలకు సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కొమ్ముల రాథ ఆదిరెడ్డి,కోటే చిన్న రాజం, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపసర్పంచ్‌కు సన్మానం



**చురకలు విలేకరి,మెట్‌పల్లి రూరల్,డిసెంబర్ 18 :** మెట్‌పల్లి మండల, ఆత్మకూర్ గ్రామ తాజా ఉపసర్పంచ్‌గా ఎన్నికైన కసాడి తిరుపతికి గురువారం యాదవ పెద్ద సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మానం చేసారు. గ్రామ అభివృద్ధి కై తనవంతుగా కృషి చేయాలనీ అన్నారు. కార్యక్రమంలో నూజీ సర్పంచ్ చౌట్ పల్లి లావణ్య అంజయ్య,యాదవ సంఘం పెద్ద మనుసులు గుండెల అంజయ్య, లక్కం రాజు,బండ మల్లేష్,లక్కం మహిపాల్,యాదవ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ఇబ్రహింపట్నం సర్పంచ్,ఉపసర్పంచ్‌కు సన్మాణం



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం డిసెంబర్ (18) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్ర సర్పంచ్ బద్దం గోపి, ఉపసర్పంచ్ నాంపల్లి రమేష్ ను ఇబ్రహీంపట్నం మాజీ జెడ్పిటిసి జేఎన్ సునీత గురువారం శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ సభ్యులు ఎలేటి చిన్నారెడ్డి,నాయకులు పుప్పాల నాగేష్,గజ్జె రాకేష్,ఓద్దె రాజు పాల్గొన్నారు.

## జిల్లా అడిషనల్ కలెక్టర్‌కు సన్మానం



**చురకలు విలేఖరి, జగిత్యాల, డిసెంబర్,18 :** జగిత్యాల జిల్లాలో మూడు విడుతలుగా నిర్వహించిన గ్రామపంచాయతీ ఎన్నికలను సజావుగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా విజయవంతంగా నిర్వహించిన సందర్భంగా గౌరవ అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) రాజ గౌడ్ ను జిల్లా పంచాయతీ అధికారి రఘువరన్ ను ట్రైని జిల్లా పంచాయతీ అధికారి రేవంత్ ని మరియు డిఆర్డిఏ అడిషనల్ పిడి మదన్మోహన్ ని పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనంద్ రావు యాల్ల అమర్నాథ్ రెడ్డి సన్మానించారు.

# బిహార్ సీఎం నితీష్ కుమార్‌పై ఏసీపికి ఫిర్యాదు

**-ముస్లిం డాక్టర్ హిజాబ్ తొలగించిన సీఎం నితీష్ కుమార్ క్షమాపణ చెప్పాలి..**
**-లేకుంటే పెద్ద ఎత్తున ఉద్యమిస్తాం**
**-ఎంపీజే నేతల హెచ్చరిక**



**చురకలు విలేఖరి,కరీంనగర్ డిసెంబర్ 18 :** బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ముస్లిం మహిళ డాక్టర్ అని చూడకుండా హిజాబ్ ను తొలగించడాన్ని తీవ్రంగా ఖండిస్తూ మూవ్మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ ఎంపీజే నాయకులు, గురువారం నగర ఏసీపికి,టూటౌన్ సిఐకి లిఖితపూర్వకం గా ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా ఎంపీజే కరీంనగర్ బాధ్యుడు సాజిద్ ఖాన్ మాట్లాడుతూ సీఎం హెూదాలో ఉన్నానని సోయి మరిచి నితీష్ కుమార్, చేసిన దౌర్భాగ్యపు పనికి ముస్లిం సమాజానికి, బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈనెల 15న సీఎం క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ ఆయుష్ వైద్యులకు నియామక పత్రాలను అందజేస్తున్న సమయములో ఆయుష్ డాక్టర్‌గా నియమకమైన నుస్రత్ పర్వీన్ బుర్ఖాలో హిజాబ్ ధరించి వచ్చిన డాక్టర్ ను, మహిళ అని చూడకుండా బలవంతముగా ఆమె ముఖముపై ఉన్న హిజాబ్‌ను తొలగించి సీఎం హెూదాలో నితీష్ కుమార్ చేసిన పని సభ్య సమాజంతలదించుకునేలా ఉందన్నారు. సీఎం హెూదాకు నితీష్ కుమార్ కళంకం తీసుకొచ్చారని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం ముస్లిం మహిళల రక్షణకు ప్రత్యేకమైన చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ ఉభయ రాష్ట్రాల్లో ఎంపీజే మహిళా విభాగం సీఎం నితీష్ కుమార్ పై ఫిర్యాదులు చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సీఎం నితీష్ కుమార్ పై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని డిజిపికి విజ్ఞప్తి చేశారు. సీఎం నితీష్ కుమార్, ముస్లిం మహిళలకు తక్షణమే క్షమాపణలు చెప్పకపోతే దేశవ్యాప్త ఆందోళనకు ఎంపీజే శ్రీకారం చుడుతుందని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఎంపీజే నగర బాధ్యుడు అమ్మార్ లతీఫీ, వసీమ్ అహ్మద్,సలీం,అల్తాఫ్, ఎంపీజే మహిళా విభాగం నాయకురాళ్లు అయేషా సమ్రీన్,జరీనా తబస్సుమ్, ఆయేషా సిద్ధిఖ,జీనత్ ఫాతిమా, గౌసియా బేగం తదితరులు పాల్గొన్నారు.

### రెవెన్యూ విశ్రాంత ఉద్యోగుల

# సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలి

**-రెవెన్యూ విశ్రాంత ఉద్యోగుల విజ్ఞప్తి**



**చురకలు, ప్రతినిధి,కరీంనగర్ డిసెంబర్ 18 :**

జాతీయ పొన్షన్ డే సందర్భంగా కరీంనగర్‌లో ని రెవెన్యూ క్లబ్‌లో విశ్రాంత ఉద్యోగులకు రెవెన్యూ క్లబ్ నేతృత్వంలో ఘనంగా సన్మానిం చారు.వారికి శాలువాలతో సత్కరించి మెమోంటోలను బహుకరించారు. ముందుగా డిఎస్ నఖారికి సమావేశం శ్రద్ధాంజలి ఘటించి నివాళ్ళు అర్పించారు.ఈ సందర్భంగా విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మోసం అంజయ్య మాట్లాడుతూ అపరిష్కృతంగా ఉన్నా విశ్రాంత ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని,డిమాండ్ చేశారు. ప్రభుత్వం అందించే పెన్షన్ అనేది బిక్షం కాదని,అది ఉద్యోగుల హక్కు అని ఆయన నినదించారు.చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్నా విశ్రాంతి ఉధ్యోగుల సమస్యలు పరిష్కారం కాకపోవడం వలన వారు తీవ్ర ఇబ్బందులకు గురవు తున్నారన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రెవెన్యూ విశ్రాంత ఉద్యోగుల పెండింగ్‌లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించి ఆదుకోవాలని కోరారు. కరీంనగర్ రెవెన్యూ క్లబ్ సహకారంలో రెవెన్యూ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. విశ్రాంత ఉద్యోగుల వివరాలతో కూడిన సంక్షిప్త సమాచారాన్ని అందించాలని, తదనంతరం ఒక సావనీర్‌ను ముద్రించనున్నట్లు సమావేశం తీర్మాణించింది. మొట్టమొదటి సారీ కరీంనగర్ రెవెన్యూ క్లబ్‌లో అధ్యక్షుడు సుధాకర్ నేతృత్వంలో జరిగిన ఈ సమావేశంలో రెవెన్యూ విశ్రాంత ఉద్యోగులు టి ఈశ్వర్,పి.కేశవరెడ్డి, పి.విశ్వముఖచారీ,వి,సురేశ్,వి.పద్మయ్య, ఏ.సత్యనారాయణ,ఎంఏ హమీద్, ఎంఏ మజీద్,బి.రాందాస్, మహమూద్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజానికి ఉపయోగపడే అంశాలను ప్రజలకు అందించాలి

**-షార్ట్ ఫిల్మ్స్ మూవి మేకర్స్ ఫోరం అధ్యక్షులు కొండేల మారుతి**
**-మంథనిలో అయ్యప్ప అనుగ్రహం లఘు చిత్రం ఆవిష్కరణ**

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ (మంథని),డిసెంబర్ 18 :** సమాజానికి ఉపయోగపడే అంశాలను, సంఘటితం చేసే విషయాలను లఘు చిత్రాల ద్వారా ప్రజలకు అందించాలని మంథని విద్యార్థి యువత వ్యవస్థాపక అధ్యక్షుడు, షార్ట్ ఫిల్మ్స్ మూవి మేకర్స్ ఫోరం అధ్యక్షులు కొండేల మారుతి అన్నారు. గురువారం పట్టణంలోని మంథని విద్యార్థి యువత కార్యాలయంలో వారాహి క్రియేషన్స్ ద్వారా మంథని పట్టణానికి చెందిన రాయి వేణుగోపాల్ రచించి నటించిన అయ్యప్ప అనుగ్రహం లఘు చిత్రాన్ని ఆవిష్కరించారు. 11నిమిషాల 57 సెకండ్ల నిడివి గల ఈ లఘు చిత్రాన్ని మంథని పట్టణానికి చెందిన చరణ్ రాజ్(చిన్న) చరవాణి తో మొత్తం లఘు చిత్రాన్ని తీసి తానే దర్శకత్వం వహించి ఎడిటింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా కొండేల మారుతి,ఫిల్మ్ సెన్సార్ బోర్డు సభ్యులు బొగోజు శ్రీనివాస్ లు మాట్లాడుతూ ప్రతిఒక్కరిలో సామాజిక బాధ్యతను గుర్తు చేయడంతోపాటు వినోదాన్ని లఘు చిత్రాలు అందిస్తున్నాయన్నారు. నిడివి తక్కువ గల లఘు చిత్రాలకు స్మార్ట్ ఫోన్లు వచ్చాక విపరీతమైన ఆదరణ పెరిగిందన్నారు. నేటి యువతలో దాగి ఉన్న సృజనాత్మకతను,




కొత్త ఆలోచనలను వెలికి తీసేందుకు లఘుచిత్రాలు దోహదపడుతున్నట్లు వారు వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ పెండ్యాల రామ్ కుమార్, ఎస్ఎఫ్ మూవీ మేకర్స్ డైరెక్టర్ నారమల్ల కృష్ణ, మంథని పట్టణానికి చెందిన లఘు చిత్రాల నటీనటులు నార్ల విజయభాస్కర్, పుప్పాల సతీష్, అడిచర్ల కర్ణాకర్, ఆకుల అజయ్, బొమ్మకంటి మల్లేష్, చిన్నారి రాయి శరణ్య లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## రాజీ మార్గమే "రాజమార్గం"

**-ఈ నెల 21న నేషనల్ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి**




**చురకలు విలేఖరి వీణవంక డిసెంబర్ 18 :** ఈ నెల 21 తేదీన నేషనల్ లోక్ అదాలత్ ను సద్వినిగం చేసుకోవాలని వీణవంక ఎస్సై ఆవు తిరుపతి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కోర్టులో పెండింగ్లో ఉన్న కాంపౌండ్ ,కాంపౌండబుల్ కేసులు పరస్పర అవగాహనతో రాజీ చేసుకునేందుకు ఇది మంచి అవకాశం అని అన్నారు. శాంతి,సామరస్యం ఏర్పడుతుంది"రాజీ మార్గమే రాజమార్గం" అనే భావనతో ముందుకు వచ్చి సమస్యలను శాంతియుతంగా పరిష్కరించుకోవచునని మండల ప్రజలు కోరారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన ఉప సర్పంచ్ శ్రీనివాస్



**చురకలు విలేఖరి వీణవంక డిసెంబర్ 18 :** వీణవంక మండల పరిధిలోని హిమ్మత్ నగర్ గ్రామానికి చెందిన ఉపసర్పంచ్ మ్యాక శ్రీనివాస్ గురువారం హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రణవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వీరి తో పాటు 4 వార్డ్ వార్డ్ మెంబర్ బొంతల రవీందర్ కాంగ్రెస్ పార్టీ చేరారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని తెలిపారు.సర్పంచ్ జడల శ్రీకాంత్,వీరయ్య, పింగిలి సంపత్ రెడ్డి,దొండపాటి సదాశివారెడ్డి, సంపత్,చిలువేరు రమేష్,ఉన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత

**-ఒకరిపై కేసు నమోదు**



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ డిసెంబర్ 18 :** తిమ్మాపూర్ మండలం లోని రేణికుంట దగ్గర అక్రమంగా తరలిస్తున్న ఇసుకతో కూడిన ఒక ట్రాక్టర్‌ని అక్రమంగా ఇసుకను ఎలాంటి అనుమతి లేకుండా వేరే గ్రామాలకు తీసుకెళున్న ట్రాక్టర్‌ని రేణిగుంట గ్రామ శివారులో పట్టుకోవడం జరిగింది.నిందితుని వివరాలు : 1) తమ్మన వేణి శ్రీనివాస్,29 yrs, r/o రేణికుంట గ్రామం, తిమ్మాపూర్ మండలం (ట్రాక్టర్ డ్రైవర్) ఇట్టి పట్టుబడిన ట్రాక్టర్ ను స్వాధీన పరచుకొని పోలీస్ స్టేషన్ కి తీసుకురావడం జరిగింది.ఎవరైనా ఇలా అక్రమంగా ఇసుకను తరలించినట్లయితే కేసు చెయ్యడం జరుగుతుందని హెచ్చరించడం జరిగింది.

## విజయోస్తవ ర్యాలీకి జన నీరజనం



**చురకలు విలేకరి బీర్‌పూర్ డిసెంబర్ 18 :** బీర్పూర్ మండలం తుంగూర్ గ్రమంలో నూతన పాలకవర్గం విజయోస్తవ ర్యాలీ. నిర్వహించగ గ్రామంలోని ప్రజలు నాయకులు పార్టీలకు అతీతంగా సర్పంచ్ గా భారీ మెజార్టీ తోఎన్నికైన రాజగోపాల్ రావును.మరియు ఉపసర్పంచ్.వార్డ్‌సభ్యులకు మంగళ హరతులతోపూల మాలలు వేసి తిలకం పెట్టి ఘనంగా సత్కరించారు. సందర్బంగా సర్పంచ్ రాజగోపాలరావు మట్లాడుతు నాపై ఎంత నమ్మకంతో గెలిపించారో.అదే నమ్మకంతో గ్రామభివృద్ధి కొరకు కృషిచేస్తా.అంటు గ్రామంలోని ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# భోజన్నపేట గ్రామానికి తొలి మహిళా సర్పంచ్ త్రివేణి

చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ డిసెంబర్ 18 : అత్యధికంగా ఓటర్లు కలిగి ఉన్న పెద్దపల్లి మండలం భోజన్నపేట గ్రామపంచాయతీ ఎన్నికల చరిత్రలో తొలిసారి మహిళ అభ్యర్థి బందారి త్రివేణి కాంగ్రెస్ పార్టీ నుండి సర్పంచిగా ఎన్నిక కావడంపట్ల గ్రామ మహిళలు మహిళా సంఘాల నాయకులతో పాటు పలు సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.బుధవారం జరిగిన భోజన్నపేట గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఏడుగురు మహిళా అభ్యర్థులు పోటీ పడగా విద్యావంతులైన బందారి త్రివేణి గెలుపొందింది,భోజన్నపేట



గ్రామపంచాయతీ ఆవిర్భావాము నుండి జనరల్,బిసి జనరల్,ఎస్సీ జనరల్ కేటాయించగా అప్పటినుండి గ్రామానికి చెందిన అన్ని వర్గాలు పురుషులు పలు దపాలుగా సర్పంచ్ పదవిని దక్కించుకొన్నారు, ఈసారి 2025 లో జరిగిన ఎన్నికల్లో భోజన్నపేట గ్రామపంచాయతీ ఎస్సీ మహిళకు కేటాయించడంతో తొలిసారిగా మహిళా అభ్యర్థికి అవకాశం రావడంతో ఏడుగురు మహిళా అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసి పోటాపోటీగా నిర్వహించిన ప్రచారంలో బందారి త్రివేణి విజయం సాధించింది, విద్యావంతురాలైన బందారు త్రివేణి గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తుందని స్థానిక ప్రజలు ఆశిస్తున్నారు, బందారు త్రివేణి తో పాటు వార్డు మెంబర్లకు సీనియర్ కార్మిక నాయకుడు దేవ వెంకటేశం గ్రామ నాయకులు ఎస్ మనోహార్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు,

# నూతన ప్రజా ప్రతినిధులకు ఘన సన్మానం

చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ డిసెంబర్18 : పెద్దపల్లి జిల్లా మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో మంత్రి శ్రీధర్ బాబు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీను బాబు ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొందిన రామగిరి మండలంలోని నూతన సర్పంచ్‌లకు,ఉప సర్పంచ్‌లకు, వార్డు సభ్యులకు రామగిరి మండల కేంద్రంలోని సెంటనరి కాలనీ టౌన్‌లోని ఐఎన్టియూసి,శ్రీ పాద భవనంలో గురువారం రామగిరి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రొద్ద బాపన్న, సెంటనరి కాలనీ టౌన్ అధ్యక్షుడు కాటం సత్యం ఆధ్వర్యంలో,ముఖ్య అతిథిగా మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోట్ల తిరుపతి యాదవ్ పాల్గొని ఘనంగా స్వాగతం పలికారు. నూతన ప్రజా ప్రతినిధులకు శాలువాలు కప్పి ఆత్మీయ సత్కారం చేశారు.ఈ సందర్భంగా మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ మాట్లాడుతూ...రామగిరి మండలంలోని మొత్తం 16 గ్రామ పంచాయతీలకు గాను 15 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరగగా,ఒక గ్రామ పంచాయతీ కోర్టు స్టే కారణంగా వాయిదా పడిందని తెలిపారు.ఎన్నికలు జరిగిన 15 గ్రామ పంచాయతీలలో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో 10 గ్రామ పంచాయతీలను కైవసం చేసుకోవడం



జరిగిందని, ఇందుకు కృషి చేసిన ప్రతి కార్యకర్తకు,నాయకులకు పేరు పేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.మిగిలిన ఐదు గ్రామ పంచాయతీలలో నాలుగు గ్రామ పంచాయతీలు ఇతర పార్టీలకు,ఒక గ్రామ పంచాయతీ ఇండిపెండెంట్ అభ్యర్థికి దక్కినట్లు పేర్కొన్నారు.ఈ ఫలితాలపై సమగ్ర సమీక్ష అవసరమని, ఆయా గ్రామాలలో ఉన్న లోటుపాట్లను గుర్తించి రాబోయే ఎంపిటీసీ,జెడ్పీటీసీ ఎన్నికలకు ముందే సరిదిద్దుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అభిప్రాయపడ్డారు.ఈ నేపథ్యంలో ఆయా గ్రామ శాఖ అధ్యక్షులు,సర్పంచ్ అభ్యర్థులతో కలిసి,మండల పార్టీ అధ్యక్షుడు బాపన్న అధ్యక్షతన రెండు మూడు రోజుల్లో సమీక్ష సమావేశం నిర్వహించాలని సూచించారు. 23,25 తేదీల్లో నోటిఫికేషన్ వచ్చే అవకాశాలు ఉన్నందున, లోటుపాట్లపై చర్చించి పరిష్కార మార్గాలు అన్వేషించాలని తెలిపారు.ఈ సమావేశాలకు సంబంధించిన షెడ్యూల్‌ను బాపన్న సిద్ధం చేయాలని కోరారు.గత పదేళ్ల కాలంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆర్థికంగా బలపడగా,కాంగ్రెస్ పార్టీ తరఫున నిజాయితీగా పనిచేసిన అభ్యర్థులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్న పరిస్థితులు ఉన్నాయని,ఇది కూడా కొన్ని గ్రామాల్లో ఎన్నికల ఫలితాలపై ప్రభావం చూపిందని తెలిపారు. అయినప్పటికీ నైతికంగా కాంగ్రెస్ పార్టీ గెలిచినట్టేనని స్పష్టం చేశారు.మంత్రి శ్రీధర్ బాబు నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గత మూడు సంవత్సరాలుగా కొనసాగుతుందని,రాబోయే ఐదు సంవత్సరాల కాలంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే కొనసాగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.అందువల్ల గ్రామ స్థాయిలో ప్రజలతో మరింత మమేకమై పనిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.సర్పంచ్ అభ్యర్థుల ఎంపిక విషయంలో ఎలాంటి వ్యక్తిగత స్వార్థం లేదని, పెద్దలు శ్రీధర్ బాబు సూచనల మేరకే అభ్యర్థులను ప్రకటించామని తెలిపారు. కొన్ని గ్రామాల్లో ఇద్దరు లేదా ముగ్గురు ఆశావహులు ఉండటంతో కొన్ని ఇబ్బందులు ఎదురైనప్పటికీ,పార్టీ ప్రయోజనాల కోసమే నిర్ణయాలు తీసుకున్నామని వివరించారు.పన్నూర్ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పార్టీ విజయం సాధించడంలో సహకరించిన గణపతికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.పార్టీ నిర్ణయాన్ని గౌరవించి ఆయన పోటీ నుంచి తప్పుకోవడం వల్లే భారీ మెజారిటీతో గెలుపు సాధ్యమైందని పేర్కొన్నారు. అలాగే ముస్త్యాల వంటి గ్రామాల్లో కూడా పార్టీ నాయకులు ఓపికతో వ్యవహరించి ఉంటే విజయం సాధ్యమయ్యేదని వ్యాఖ్యానించారు. రాబోయే ఎంపిటీసీ,జెడ్పీటీసీ ఎన్నికల్లో పార్టీ శ్రేయస్సు కోసం అందరూ సమష్టిగా పనిచేయాలని, అవకాశాలు రాని వారు ఓపికతో ఎదురుచూస్తే భవిష్యత్తులో తప్పకుండా అవకాశాలు వస్తాయని సూచించారు.ఈ కార్యక్రమం లో అన్ని గ్రామ శాఖ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు, నాయకులు,కార్యకర్తలు అన్ని విభాగాల నాయకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బీసీల ఐక్యతతో రాజ్యాధికారం

చురకలు ప్రతినిధి కమాన్ పూర్ డిసెంబర్ 18 : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మూడు విడతల్లో జరిగిన స్థానిక పంచాయతీ ఎన్నికల్లో బీసీలు తమ సత్తాను బలంగా చాటారని, అనేక గ్రామాల్లో సర్పంచులుగా గెలుపొంది ఘన విజయాన్ని సొంతం చేసుకున్నారని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కందుల సదాశివ్ తెలిపారు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో బీసీలు చూపిన ఈ స్ఫూర్తి,



ఐక్యతను రాజకీయ అధికార సాధన వైపు మళ్లించాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలకు సామాజిక న్యాయం సక్రమంగా జరగాలంటే 42 శాతం రిజర్వేషన్లు తప్పనిసరని, హైకోర్టు, సుప్రీంకోర్టు పరిమితుల కారణంగా ప్రస్తుతం తగ్గిన రిజర్వేషన్లను పునరుద్ధరించేందుకు బీసీలంతా పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా ఒకే తాటిపైకి రావాలని పిలుపునిచ్చారు. బీసీ హక్కుల సాధన కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఏకకాలంలో గట్టి ఒత్తిడి పెంచేలా ఐక్యమత్యంతో పోరాటం చేయాల్సిన సమయం ఆసన్నమైందని స్పష్టం చేశారు.??స్థానిక సంస్థల్లో సత్తా చాటినట్లే రాబోయే అన్ని ఎన్నికల్లోనూ బీసీలు రాజకీయంగా మరింత చైతన్యమై రాణించాలని ఆయన కోరారు. తమ హక్కులు, రాజ్యాధికారాన్ని సాధించుకునే వరకు నిర్విరామంగా పోరాటం చేయాలని, అప్పుడే బీసీల ఆకాంక్షలు నెరవేరుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.రాష్ట్రవ్యాప్తంగా స్థానిక పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన బీసీలకు కందుల సదాశివ్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## డీఎంహెచ్‌ఓకు వినతి పత్రం అందజేత



చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ డిసెంబర్ 18 : పెద్దపల్లి జిల్లా వైద్యాధికారి నీకి ఆశ వర్కర్లు వినతిపత్రం అందజేశారు. తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో కమాన్ పూర్ పిహెచ్సి ఆశా వర్కర్లు గత పెండింగ్లో ఉన్న లెప్రసీ బిల్లులు చెల్లించాలని డిఎంహెచ్ఓ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. పెండింగ్ బిల్లులు చెల్లిస్తేనే లెప్రసీ సర్వే చేస్తామని జిల్లా అధికారికి తెలియజేయడం జరిగింది.డిఎంహెచ్ఓ స్పందిస్తూ పెండింగ్ బిల్లుల గురించి విచారణ జరిపి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షురాలు జి జ్యోతి ఆశ యూనియన్ నాయకులు అమృత,రమ, మల్లీశ్వరి,సరూప,శ్యామల రాజేశ్వరి,హేమలత,కళ్యాణి,ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన డీఎంహెచ్‌ఓ ప్రమోద్ కుమార్



చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ డిసెంబర్ 18 : పెద్దపల్లి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి (డిఎం & హెచ్ఓ)గా డాక్టర్ కె. ప్రమోద్‌కుమార్ బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షని మరియు అదనపు కలెక్టర్ (రెవెన్యూ) దాసరి వేణుని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ భేటీకి డాక్టర్ వి.వాణిశ్రీ కూడా హాజరయ్యారు.ఇప్పటివరకు ఇన్‌చార్జి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా విధులు నిర్వహించిన డాక్టర్ వి. వాణిశ్రీ యథావిధిగా ప్రోగ్రాం అధికారి (ఎం.హెచ్.ఎన్)గా పెద్దపల్లిలోనే కొనసాగనున్నారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్ ఆర్‌బీఎస్‌కే సిబ్బందికి నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొని,కార్యక్రమాల అమలుపై దిశానిర్దేశం చేశారు.ఈ సమీక్ష సమావేశంలో వివిధ ప్రోగ్రాం అధికారులు,ఆర్‌బీఎస్‌కే డాక్టర్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన సర్పంచులను సన్మానించిన ఎమ్మెల్యే



చురకలు ప్రతినిధి, జగిత్యాల, డిసెంబర్ 18 : జగిత్యాల నియోజకవర్గంలో ఇటీవలే జరిగిన గ్రామ పంచాయితీ ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచులను గురువారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తానని, గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు మెంబర్లు పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీర్పూర్, రాయికల్, సారంగాపూర్, జగిత్యాల రూరల్, జగిత్యాల అర్బన్ మండలాలకు చెందిన నూతన పర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

# పైడిపల్లి ఘటనపై కేసులు నమోదు డీఎస్పీ రఘు చందర్

**చురకలు విలేఖరి,జగిత్యాల, డిసెంబర్, 18 :** వెల్గటూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పైడిపల్లి గ్రామంలో బుధవారం  జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా ఓట్ల లెక్కింపు అనంతరం, ఎన్నికల్లో ఓడిపోయిన ఒక వ్యక్తి తన అనుచరులు మరియు కొందరు గ్రామస్తులతో కలిసి పోలింగ్ స్టేషన్ వద్ద నిరసనకు దిగారని,ఈ సందర్భంగా ఆందోళనకారులు పోలింగ్ సిబ్బంది విధులకు ఆటంకం కలిగిస్తూ, బ్యాలెట్ బాక్సులను తరలించకుండా అడ్డుకొని, పోలింగ్ కేంద్రం ఎదుట బైఠాయించి ఆందోళన చేపట్టారని జగిత్యాల డీఎస్పీ తెలిపారు. పరిస్థితిని శాంతియుతంగా పరిష్కరించేందుకు పోలీసులు సుమారు రెండు గంటల




పాటు నచ్చజెప్పడానికి ప్రయత్నించినప్పటికీ, ఆందోళనకారులు వినకుండా ప్రతిఘటించారాని, ఆందోళనకారులు పోలింగ్ సిబ్బంది మరియు పోలింగ్ సామాగ్రిని ధ్వంసం చేయడానికి ప్రయత్నించడంతో పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు పోలీసులు స్వల్ప లాఠీచార్జి చేశారని, అనంతరం ఆందోళనకారులు పోలీసు అధికారులపై మరియు పోలీసు వాహనాలపై రాళ్లు రువ్వడంతో నలుగురు పోలీసు అధికారులకు గాయాలు కావడంతో పాటు రెండు పోలీసు వాహనాలు ధ్వంసం అయ్యాయని డీఎస్పీ తెలిపారు.పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారడంతో, ప్రజల భద్రత మరియు శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా పోలీసులు గాల్లోకి కాల్పులు జరిపి ఆందోళనకారులను చెదరగొట్టారాని,అనంతరం బ్యాలెట్ బాక్సులు మరియు పోలింగ్ సిబ్బందిని పటిష్ట బందోబస్తు మధ్య సురక్షితంగా అక్కడి నుంచి తరలించారని,ఈ ఘటనపై రిటర్నింగ్ అధికారి  మరియు పోలీసు అధికారులు ఇచ్చిన ఫిర్యాదుల మేరకు, అలాగే మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లంఘనకు సంబంధించి, వెల్గటూర్ పోలీస్ స్టేషన్‌లో సంబంధిత వ్యక్తులపై రెండు కేసులు నమోదు చేయడం జరిగిందని డీఎస్పీ తెలిపారు.ఈ ఘటనకు బాధ్యులైన వారిపై చట్టప్రకారం  చర్యలు తీసుకుంటామని డీఎస్పీ రఘు చందర్ తెలిపారు.

# సహస్ర లింగాలకు సహస్ర వస్త్రాల అలంకరణ ప్రత్యేక పూజలు



**చురకలు విలేఖరి,జగిత్యాల, డిసెంబర్, 18 :** రూరల్ పొలాస గ్రామంలోని సహస్ర లింగాల దేవాలయంలో మాస శివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు ఈ సందర్భంగా గురువారం మాస శివరాత్రి పురస్కరించుకొని ఆలయాన్ని సర్వంగ సుందరంగా అలంకరించి సహస్ర లింగాలకు  అభిషేకాలు, ప్రత్యేక పూజలను నిర్వహించి సహస్ర లింగాలకు భక్తుల స్వహస్తాలతో వస్త్రాలను. చక్కగా అలంకరించి స్వామివారికి మంగళహారతులను సమర్పించారు.విశేష సంఖ్యలో భక్తులు పాల్గొని  సహస్ర లింగాలను దర్శించుకున్నారు విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వాదాన్ని అందజేశారు.ఈనాడు కార్యక్రమంలో ఆలయ నివాహకులు నలమాసు గంగాధర్ ఆలయ కమిటీ సభ్యులు భక్తులు ప్రముఖులు పాల్గొన్నారు.

# ప్రజలకు జవాబుదారిగా పనిచేయాలి

**-సర్పంచుల సన్మాణ సభలో మాజీ మంత్రి కొప్పుల**

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, డిసెంబర్ 18 :** నూతనంగా ఎన్నికైన సర్పంచు లు ప్రజలకు జవాబు దారిగా పనిచేయాలని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ సూచించారు. జగిత్యాల జిల్లా ధర్మపురి నియో జకవర్గం వెల్గటూర్ మండలం లో బిఆర్ఎస్ మద్దతుతో గెలిచి న వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచ్, వార్డు సభ్యులను గురువారం వెల్గటూర్ మండల కేంద్రంలో శాలువాలతో సన్మానిం చిఅభినందించారు.స్థానికపంచా యతీ



ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి దిమ్మతిరిగే ఫలితాలు వచ్చాయ ని,ప్రజల తీర్పు చూసి కాంగ్రెస్ నాయకులకు షాక్ తగిలిందని,కేసీఆర్ గారి నాయకత్వంలో ధర్మపురి నియోజకవర్గం తోపాటు రాష్ట్రం మొత్తం అద్భుతంగా అభివృద్ధి చెంది తెలంగాణ పల్లెలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని కొప్పుల పేర్కొన్నారు.నాడు ఢిల్లీలో అవా ర్డులు ఇస్తే తెలంగాణ పల్లెలపేర్లు లేకుండా జాబితా ఉండేది కాదు. కానీ రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన ఈ రెండేళ్లలో తెలంగాణ కు ఒక్క అవార్డు కూడా రాలేదని బీఆర్ఎస్ లో గెలిచిన వారిని బలవంతంగా పార్టీలో చేర్చుకో వాలని చూస్తే కుదరదని, ఎందు కంటే బీఆర్ఎస్ కార్యకర్తలు ఉద్యమకారులని బెదిరింపులకు లొంగరన్నారు.రెండేళ్ల తర్వాత మళ్ళీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభు త్వమేనని,మళ్ళీ కేసీఆర్  ముఖ్యమంత్రి అవుతారని తెలిపారు.గెలిచిన సర్పంచులం తా ధైర్యంగా ఉండండి. మళ్ళీ గ్రామాలకు మంచి రోజులు వస్తాయి. అభివృద్ధి పథంలో మన గ్రామాలన్నీ పయనిస్తాయ ని కొప్పుల ఈశ్వర్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమం లో మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు గంద్రనర్సింగ్ రావు,రాంచంద్రం గౌడ్,జూపాక కుమార్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వయోవృద్ధులకు టాస్క ఆసరా

**-సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్**



**చురకలు విలేఖరి,కోరుట్ల డిసెంబర్ 18 :** వయోవృద్ధులకు తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ (టాస్క) ఆసరాగా ఉందని ఆ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ అన్నారు.గురువారం కోరుట్ల డివిజన్ టాస్క కార్యాలయంలో వయోధికుల రక్షణ,పోషణ చట్టం పై పబ్బా శివానందం ఆధ్వర్యంలో  వివిధ సంఘాల ప్రతినిధులకు హరి అశోక్ కుమార్  అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా కోరుట్ల టాస్క అసోసియేషన్ ముద్రించిన గోడ క్యాలెండర్లను ,పిలుపు పుస్తకాలను హరి అశోక్ కుమార్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిరాదరణకు గురవుతున్న వయోవృద్ధ తల్లిదండ్రులు  తమ అసోసియేషన్ ద్వారా  ఆర్డీవో కు ఫిర్యాదు చేస్తే  సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు.ఆర్డీవో తీర్పును విస్మరిస్తే 6 నెలల జైలు శిక్ష తో పాటు జరిమానా విధించే వీలుందన్నారు.ఈ కార్యక్రమంలో  జిల్లా ఉపాధ్యక్షుడు పి.సి.హన్మంతరెడ్డి,కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం,రిటైర్డ్ ఉద్యోగుల కోరుట్ల అధ్యక్షుడు ఎస్.ప్రకాష్,వివిధ సంఘాల ప్రతినిధులు కొంతం రాజం,అయిలినేనీ వెంకటేశ్వర్ రావు,పీసరి అశోక్ కుమార్,హరి దాస్,తదితరులు పాల్గొన్నారు.

# పైడిపల్లిలో సద్దుమణిగిన "పంచాయతీ"గొడవ

**-ఆందోళన కారులపై కేసు నమోదు**

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, డిసెంబర్ 18 :** జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం వెల్గటూర్ మండలం పైడిపల్లి గ్రామ పంచాయతీ ఎన్నిక కౌంటింగ్‌లో అవకతవకలు జరిగాయాన్న అనుమానంతో రీకౌంటింగ్ జరుపాలన్న విషయంలో పోలీసులు రంగ ప్రవేశం చేయడం తో బుధవారం రాత్రి చెలరేగిన గొడవ ప్రస్తుతం సద్దుమనిగింది.గ్రామంలో బి ఆర్ ఎస్ మద్దతురాలు మంగ సర్పంచ్ గా బ్యాట్ గుర్తుపై పోటీచేయగా, బిజెపి మద్దతు రాలు మమత బాల్ గుర్తుపై పోటీచేసింది పోలింగ్ అనంత రం ఓట్ల లెక్కింపు సమయంలో బాల్ లీడ్ లో ఉన్నట్లు అనధికా రిక సమాచారం రావడంతదనం తరం ఓడిపోయినట్లు బ్యాట్ అభ్యర్థి గెలిచినట్లు అధికారిక ప్రకటన వెలువడడంతో అనుమానం తో రీకౌంటింగ్ చేయాలని చెలరేగిన గొడవ పోలీసులు రంగ ప్రవేశం చేసి గొడవకు దిగిన వారిని చెదరగొట్టే క్రమంలో గొడవ పెద్దదై రాళ్లు రువ్వుకునే పరిస్థితి తో గాలిలోకాల్పులుజరిపేస్థాయి కి వెళ్ళడం తో గొడవ తీవ్రస్థాయి కి చేరి భారీగాపోలీసుబలగాలు మొహరించడం తో గ్రామంలో ఉద్రిక్త వాతావరణం చోటుచేసు కొంది. గురువారం కూడా గ్రామంలో పోలీసు బలగాలుమొహరిం చడంతో ప్రత్యర్తివర్గాలు తిరిగి ఎలాంటి గొడవలకుదిగకపోవడం తో గొడవ సద్దుమనిగింది,ఈ ఎన్నికలో గంగుల మంగ సర్పంచ్‌గా గెలుపొందినట్లు ప్రకటించారు.బుధవారం రాత్రి ఎన్నికల విధులకు ఆటంకం కలిగించి, పోలీసు వాహనాలు ద్వంసం,రాళ్లు రువ్వి పోలీసులను గాయపరిచ్చినందుకు కేసు నమోదు చేసినట్లు తెలిసింది.ఈ గొడవ పట్ల బిజెపి నాయకులు పైడిపల్లి గ్రామంలో పర్యటించి కౌంటింగ్ అవకతవకల పై ఆరా తీశారు. ఈ విషయం పై ఎన్నికల ఉన్నత అధికారుల కుఫిర్యాదు చేయనున్నట్లు ప్రకటించారు.

# న్యూ కేమ్ బ్రిడ్జి స్కూల్లో చరిత్ర గ్రంథ పుస్తకావిష్కరణ

**చురకలు, విలేఖరి,కరీంనగర్, డిసెంబర్ 18 :** ప్రథమ భారత స్వాతంత్ర్య సంగ్రామంలో ప్రాణత్యాగం చేసిన అమరవీరుల స్మరణార్థంగా నగరంలోని న్యూ కేంబ్రిడ్జ్ పబ్లిక్ స్కూల్, ఖాన్‌పురాలో చరిత్ర గ్రంథ ఆవిష్కరణ కార్యక్రమం బుధవారం మధ్యానం ఘనంగా జరిగింది.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కరీంనగర్ జిల్లా డీసీసీ మైనార్టీ చైర్మన్ ముహమ్మద్ తాజుద్దీన్ మాట్లాడుతూ, "భారత స్వాతంత్ర్య పోరాటంలో మత, కుల, ప్రాంత, భాష భేదాలు లేకుండా ప్రజలంతా ఏకతాటిపై నిలబడి పోరాడారు. అనేక త్యాగాలు, బలిదానాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం లభించింది. బ్రిటిష్ ప్రభుత్వం 'విభజించు-పాలించు' అనే కుట్రతో దేశాన్ని విభజించడానికి ప్రయత్నించినప్పటికీ, సమరయోధుల ఐక్యత భావం వల్లే స్వేఛ్ఛసాధ్యమైంది. ఆ ఐక్యత భావాన్ని మరింత బలపరచి దేశాన్ని ప్రపంచంలో అగ్రగామి రాజ్యంగా తీర్చిదిద్దడం మనందరి బాధ్యత" అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నిర్వాహకులు యం. ఏ. జమీల్, ఖాజా మాజ్హరుద్దీన్, స్కూల్ ప్రిన్సిపల్ ఇరానీ ఖాసీం, అడ్వకేట్ షేక్ బారి, వసీం అవేజ్, ఇమ్రాన్ ఘని, అజీముద్దీన్తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.కార్యక్రమం చివరిలో ప్రఖ్యాత చరిత్రకారుడు సయ్యద్ నసీర్ అహమ్మద్ రచించిన "అల్లురిక సీతారామరాజు కు అండగా నిలిచిన ఫజ్లుల్లాహ్ ఖాన్ %--% షేక్ మదీనా" అనే చరిత్ర గ్రంథాన్ని ముఖ్య అతిథి




ముహమ్మద్ తాజుద్దీన్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.

# బీజేపీలో చిచ్చు రేపిన "తుమ్మనపల్లి"

**-ఈటల ప్రచారానికి రాకుండా అడ్డుకున్నారని ఆరోపించిన బిజెపి సర్పంచ్ అభ్యర్థి**
**-బీజేపీ మండల అధ్యక్షుని రాజీనామా**
**-మరోసారి బయటపడ్డ బండి - ఈటల వర్గం విభేదాలు**





Today
Forwarded many times
బీజేపీ కార్యకర్తలు అందరికీ నా నమస్కారం నా పేరు బేటీ తిరుపతిరెడ్డి నేను భారతీయ జనతా పార్టీ సీనియర్ కార్యకర్తను తుమ్మనపల్లి గ్రామ సర్పంచ్ గా నేను పోటీ చేశాను చేసే ముందు కృష్ణారెడ్డి జిల్లా అధ్యక్షులు మరియు మండల అధ్యక్షుడు రావుల కుమార్ మా ఇంటి వద్ద మీటింగ్ పెట్టి మీరు ఈటల రాజేందర్ గారిని మీ ఊర్లోకి తీసుకురావద్దని తీసుకొస్తే తీసుకొస్తే బాగుండదని వార్నింగ్ ఇచ్చారు నీకు ఎలాంటి ఆర్థిక సహాయం అయినా మేము పార్టీ తరఫున చేస్తామని హామీ ఇచ్చారు నాకు ఈటల రాజేందర్ గారు ప్రచారం చేసి ఆర్థిక సాయం చేస్తానన్నాడు ఈ పెద్దల కొట్లాటలో నేను బలైపోయాను నేను సొంతంగా ప్రచారం చేసుకుని ఆర్థిక సాయం లేకుండన గెలిచేటువంటి సీట్లు 168

**(కోరెం సుధాకర్ రెడ్డి చురకలు ప్రతినిధి, హుజురాబాద్)**

హుజురాబాద్ మండలం తుమ్మనపల్లి గ్రామం హుజురాబాద్ బీజేపీలో చిచ్చురేపింది. ఇక్కడ బీజేపీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసిన బేతి సులోచన తిరుపతి రెడ్డి ఓటమికి పార్టీ నేతలు కారణమంటూ... అయన రాసిన లేఖ సోషల్ మీడియాలో వైరల్గా మారింది. దీంతో మండల బీజేపీ అధ్యక్షుడు రాముల కుమార్ తన పదవికి రాజీనామా చేసారు.

**తిరుపతి రెడ్డి లేఖలో ఏం రాశారంటే..**

తన సతీమణి సులోచన సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేయగా.. జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, మండల అధ్యక్షుడు రాముల కుమార్ సమావేశం పెట్టారు. మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ను గ్రామంలోకి ప్రచారానికి తీసుకురావద్దు.. అని వార్నింగ్ ఇచ్చారు. ఆర్థిక సహాయం చేస్తామంటూ చివరివరకు నమ్మించారు. కానీ ఈటల రాజేందర్ గారు మా గ్రామానికి వస్తా అని అన్నారు. ఆర్థిక సహాయం చేస్తా అని హామీ ఇచ్చారు. దీంతో నాకు ఆర్థిక సహాయం అందలేదు. 168 ఓట్లతో ఓటమి చెందాను. రావుల కుమార్ పెద్ద మోసగాడు. నేను బాధపడుతున్నా. నన్ను పార్టీ నుండి సస్పెండ్ చేసినా మంచిదే.. హుజురాబాద్ ఉప ఎన్నికలో లక్షలాది రూపాయలు కుమార్ సంపాదించాడు. అవి ఈటల రాజేందర్ ఇచ్చినవే.. డబ్బులిస్తాం అంటూ.. గంటగంటకు నమ్మించి గెలిచే సీటును పోగొట్టారు. నేతల ఆధిపత్య పోరులో నేను బాలి అయ్యాను.. అంటూ. తిరుపతి రెడ్డి తన లేఖలో పేర్కొన్నారు.

**అధ్యక్ష పదవికి రాముల కుమార్ రాజీనామా**

తుమ్మనపల్లి అభ్యర్థి భర్త తిరుపతి రెడ్డి రాసిన ఘాటైన లేఖ వైరల్ కాగానే... బీజేపీ మండల అధ్యక్ష పదవికి రాముల కుమార్ రాజీనామా చేసారు. ఈ వ్యవహారం బీజేపీ తో పాటు నియోజకవర్గంలో చర్చనీయాంశం అయింది.

**మరోసారి బయటపడ్డ విభేదాలు**

బీజేపీ నేత తిరుపతి రెడ్డి రాసిన లేఖతో ఆ పార్టీలో ఉన్న కుమ్ములాటలు, గ్రూపులపోరు మరోసారి బహిర్గత మైంది. బండి ఈటల వర్గాల పోరులో సామాన్య కార్యకర్తలు బలవు తున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. ఈటల ఇది తన ఇలాఖా అని చెప్తుండగా బీజేపీ జిల్లా అధ్యక్షడు గంగాడి కృష్ణారెడ్డి అభ్యర్థులను నిలిపి ఈటలకు ప్రచారానికి రాకుండా అడ్డుకునే ప్రయత్నం చేసినట్లు తెలు స్తోంది.అలాగే ఈటల వర్గం సర్పం చులను ఓడించే ప్రయత్నాలు జరిగినట్లు స్వయంగా బీజేపీ నేతలే బహిరంగంగా చెప్తున్నారు. ఏదిఏమైనా బీజేపీ అంతర్గత పోరులో పార్టీకి నష్టం జరగడంతో పాటు..కష్టపడి పనిచేసే తమకు కూడా నష్టం జరుగుతోందని కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది.

## నీటి పారుదల శాఖ
# ఫోరమ్ సభ్యత్వ నమోదు



**చురకలు విలేఖరి,జగిత్యాల, డిసెంబర్, 18 :** జగిత్యాల జిల్లా నీటి పారుదల శాఖ చీఫ్ ఇంజనీర్ కార్యాలయం లో టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్ మరియు ప్రధాన కార్యదర్శి ముజీబ్ హుసేని ఆదేశాల మేరకు టిఎన్జీఓ అధ్యక్షులు మిర్యాల నాగేందర్ రెడ్డి మరియు జిల్లా కార్యదర్శి ఊకంటి అమరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నీటి పారుదల శాఖ ఎన్జీఓ ల ఫోరమ్ అడ్ హాక్ కమిటి రాష్ట్ర కన్వీనర్ సంగెం లక్ష్మణ్ రావు అతిథులుగా పాల్గొని సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈనాటి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో జగిత్యాల జిల్లా నీటి పారుదల శాఖ ఉద్యోగులు పాల్గొని టింగో సంఘ సభ్యత్వం తీసుకోవడం జరిగినది. ఈ సందర్భంగా టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు నాగేందర్ రెడ్డి మరియు కన్వీనర్ సంగెం లక్ష్మణ్ రావు మాట్లాడుతూ టిఎన్జీఓ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులకు కృషి తో ఉద్యోగుల పెండింగ్ సమస్యలన్నీ పరిష్కరించబడుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో టీజీవో జిల్లా కార్యదర్శి మామిడి రమేష్, కేంద్ర సంఘం కార్యదర్శి రాగి శ్రీనివాస్, టిఎన్జీఓ జిల్లా నాయకులు సల్వాజీ శ్రీనివాస్, సాహెద్ బాబు, మధుకర్, వెంకట పవన్, సునీత్ కుమార్, తాటికొండ రమేష్, అజ్గర్, మల్లయ్య, జనార్దన్, నగేష్, సత్యనారాయణ, హఫీజ్, ప్రభాకర్, మహమూద్ అలీ, విజయ్, ముబీన్, సుమీరా పర్వీన్, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఉప సర్పంచ్ పదవికి వీడిన ఉత్కంఠ

**-బతికపల్లి గ్రామ సర్పంచ్‌గా ముంజ మహేశ్వరి,ఉప సర్పంచ్‌గా కస్తూరి పద్మ**



**చురకలు విలేఖరి పెగడపల్లి, డిసెంబర్ 18 :** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలోని బతికపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల ఓట్ల లెక్కింపు విషయంలో ఉత్కంఠ నెలకొంది. బుధవారం రాత్రి వరకు కొనసాగిన ఓట్ల లెక్కింపులో ముంజ మహేశ్వరి 74 ఓట్ల మెజార్టీతో గెలుపొందగా, వార్డు సభ్యుల లెక్కింపులో ఉత్కంఠ నెలకొంది. మొత్తం 14 వార్డుల ఓట్ల లెక్కింపు పూర్తి చేయగా ఉప సర్పంచ్ పదవికి కావలసిన వార్డు సభ్యుల సంఖ్య బలం ఎవరికి లేకపోవడంతో ఉప సర్పంచ్ పదవి ఎన్నిక గురువారం కు ఎన్నికల అధికారులు వాయిదా వేశారు. సర్పంచిగా గెలుపొందిన ముంజ మహేశ్వరి ప్యానల్ కు గురువారం వార్డు సభ్యుల సంఖ్య బలం చేకూరడం తో ఉప సర్పంచ్ గా కస్తూరి పద్మ ను గురువారం మధ్యాహ్నం గం. 3.30 ని.లకు ఎన్నికల అధికారులు ప్రకటిం చడంతో ఉత్కంఠకు తెర పడింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆనందం వ్యక్తం చేస్తూ బతికపల్లి గడ్డ .... జీవన్ రెడ్డి అడ్డా అని నినాదాలు చేస్తూ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు తాటిపర్తి ప్రభాకర్ రెడ్డి, తాటిపర్తి శోభారాణి, మాజీ ఉప సర్పంచులు తాటిపర్తి మాధవరెడ్డి, జక్కుల మల్లేశం, కాంగ్రెస్ పార్టీ నాయకులు తాటిపర్తి మమత,ఇప్ప గంగారెడ్డి,ఇప్ప మహిపాల్ రెడ్డి,పెయ్యాల రాజు,ఉరుమల్ల వేణు గోపాల్ రెడ్డి, ముంజ మధుకర్ గౌడ్, బాలసాని శ్రీనివాస్ గౌడ్, బాలసాని మల్లేశం గౌడ్, ముంజ మొండయ్య గౌడ్, బాలసాని కిషన్ గౌడ్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా వలసదారుల దినోత్సవం



**చురకలు విలేఖరి,జగిత్యాల, డిసెంబర్, 18 :** అంతర్జాతీయ వలసదారుల దినోత్సవం సందర్భంగా ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ యూఏఈ అధ్యక్షులు బత్తిని రాజా గౌడ్ అబూదాబీ మాట్లాడుతూ పౌరులందరి కోసం ఐక్యరాజ్య సమితి డిసెంబర్ 18 ని అంతర్జాతీయ వలసదారుల దినోత్సవంగా (ఇంటర్నేషనల్ మైగ్రంట్స్ డే) గా ప్రకటించింది అని అన్నారు. ఈమేరకు ఐక్యరాజ్య సమితి సర్వప్రతినిధి సభ (యునైటెడ్ నేషన్స్ జనరల్ అసెంబ్లీ) 31 ఏళ్ల క్రితం 18 డిసెంబర్ 1990 సంవత్సరంలో జరిగిన సమావేశంలో "అందరు వలస కార్మికులు,వారి కుటుంబ సభ్యుల హక్కుల రక్షణ" గురించి ఒక తీర్మానాన్ని ఆమోదించింది.అని ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ యూఏఈ అధ్యక్షులు బత్తిని రాజాగౌడ్ అన్నారు.అలాగే ఉన్న ఊరిలో ఉపాధి,ఉద్యోగ అవకాశాలు సన్నగిల్లడం వలసలకు ఒక కారణం కాగా, అధిక వేతనాలు మరింత మెరుగైన జీవం కోసం వేరే ప్రాంతాలకు వెళ్లడం మరొక కారణం.పల్లెల నుండి పట్టణాలకు గాని,ఒక రాష్ట్రం నుండి మరొక రాష్ట్రానికి గాని వెళ్లడాన్ని అంతర్గత వలసలు అంటారు.ఒకదేశం నుండి మరొకదేశానికి వెళ్లడాన్ని అంతర్జాతీయ వలసలు, అంటారు.భారత విదేశాంగ మంత్రి గల్ఫ్ దేశాలలో పర్యటించి ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలి అని రాజాగౌడ్ అన్నారు, అదేవిధంగా విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ వారు ముంబయి లో ఏర్పాటు చేసిన విధంగా "విదేశ్ భవన్" ను హైదరాబాద్ లో ఏర్పాటు చేయాలి అన్నారు.లెబర్ కాంట్రాక్ట్ ప్రకారం వేతనం సౌకర్యాలు,కంపనీ వివరాలు పక్కగా తెలుసుకొని గల్ఫ్ కు రావాలి, మరియూ ప్రభుత్వ గుర్తింపు పొందిన ఏజెన్సీ ద్వార గల్ఫ్ కు రావాలి అని రాజాగౌడ్ అన్నారు,గల్ఫ్ కు కొత్తగా వచ్చిన కార్మికులకు పలు సూచనలు చేశారు.గల్ఫ్ దేశాలలో వాతావరణ మార్పులు వలస కార్మికుల ఆనారోగ్య సమస్యలు మరియు మరణాలు , వాతావరణ మార్పులు లింగ సమానత్వం,వలస కార్మికుల హక్కులు, గల్ఫ్ నుండి వాపస్ వచ్చిన కార్మికుల పునరావాసం పునరేకీకరణ పథకాల అమలులో కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాల పాత్ర అనే అంశంపై ఈ సమావేశాల్లో రాజాగౌడ ప్రసంగించరు,గల్ఫ్ దేశాల్లో నిర్మాణ రంగ కార్మికులు ఎదుర్కుంటున్న అనేక సమస్యలను రాజా గౌడ్ దృష్టికి కార్మికులు తీసుకెళ్లరు, ఈ కార్యక్రమాల్లో కే బంటి, వి సాగర్, రమేశ్ , మహారాజ్ ,కిరణ్, సాయికిరణ్, పి రఘు,ఏ నరేష్ పి,మనోజ్,శ్రీనివాస్ గల్ఫ్ కార్మికులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ సర్పంచులను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్

**-గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేయాలని పిలుపు**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 18 :** ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ బలపర్చగా గెలిచిన సర్పంచులను, వార్డు సభ్యులను హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీష్ కుమార్ ఘనంగా సన్మానించారు. గురువారం సాయంత్రం హనుమకొండలోని తన నివాసానికి వచ్చిన సర్పంచులను శాలువాలు, పూలమాలలతో సన్మానించి అభినందించారు. హుస్నాబాద్ మండలంలోని పందిల్ల గ్రామ సర్పంచిగా ఎన్నికైన తోడేటి రమేష్, నాగారం సర్పంచ్ గా ఎన్నికైన విజ్జగిరి సంపత్, పొట్లపల్లి సర్పంచ్ గా ఎన్నికైన రాచపల్లి శ్రీనివాసులను సతీష్ కుమార్ అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా సతీష్ కుమార్ మాట్లాడుతూ కొత్తగా గెలిచిన సర్పంచులు గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేయాలని అన్నారు. ప్రభుత్వం ద్వారా రావాల్సిన నిధులను రాబట్టుకోవడంతోపాటు గ్రామస్తుల సమస్యల పరిష్కారం పై దృష్టి పెట్టాలని సూచించారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకులు అభ్యర్థులను బెదిరింపులకు గురిచేసి కాంగ్రెస్ పార్టీ లోకి చేర్చుకుంటున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల బెదిరింపులకు భయపడొద్దని, బీఆర్ఎస్ పార్టీ తో పాటు పార్టీ అధిష్టానం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల, గ్రామ స్థాయి నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

